క్లుప్తంగా

మౌలిక సదుపాయాలను గుర్తించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

నగరి : ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన మౌలిక సదుపాయాలను గుర్తించి వివరాలు అందించాలని ఎంఈఓలు శ్రీదేవి, నమశ్శివాయం అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో స్కూల్ అసిస్టెంట్లకు మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం వచ్చిన మార్గదర్శకాలను విశదీకరించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాలలకు అవసరమైన సదుపాయాలను గుర్తించి తెలియజేయాలన్నారు. ఏఈలు శైలేంద్ర, సురేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను ప్రధానోపాధ్యాయులకు వివరించారు. కల్పించవలసిన మౌలిక సదుపాయాల వివరాలను తెలియజేస్తే దానికనుగుణంగా ఎస్టిమేట్లు సిద్ధం చేసి పంపుతామన్నారు.

ప్రొటోకాల్ పాటించండి



ఎంపీడీవో వరప్రసాద్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ నాగరాణి, నేతలు

వెదురుకుప్పం: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన తమకు ప్రొటోకాల్ ప్రకారం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు చేయాలని ఎంపీపీ నాగరాణి కోరారు. ఆమె సోమవారం ఎంపీడీవో వరప్రసాద్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి టీడీపీ కార్యకర్తలతో పింఛన్ల పంపిణీ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు తమకు ఆహ్వానం లేకపోతే తాము ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకునే అధికారం తమకు ఉందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ అందరి సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అనంతరం ఎస్ఐ శేషగిరిని కలిసి అక్రమంగా కేసులు నమోదు చేయకుండా ఇరువర్గాలను పిలిచి సామరస్యంగా పరిష్కరించాలని కోరారు.

మహాప్రస్థానం వాహనం వితరణ



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

పుత్తూరు: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి మనోహర్‌రాజు చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన మహాప్రస్థానం వాహనాన్ని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి కష్టంలో పాలు పంచుకోవాలన్న మంచి ఆలోచన చేసిన ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు. ఆస్పత్రిలో ఎవరైనా మృతి చెందితే వారి ఇంటి వద్దకు మృతదేహాన్ని ఉచితంగా చేరవేయడానికి ఈ వాహనాన్ని వినియోగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణకాంత్, పార్టీ నాయకులు ఏలుమలైరెడ్డి, చినబాబు, మాధవయ్య, నారాయణబాబు, జీవరత్నంనాయుడు బాలసరస్వతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ మోహన్‌కృష్ణ

పాలసముద్రం : మండలంలోని చిన్నారులకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని వైద్యాధికారి మోహన్‌కృష్ణ ఆదేశించారు. ఆయన సోమవారం సీహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ సుశీల, మురళితో కలిసి పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడు తూ మండలంలో బిడ్డ పుట్టిన 24 గంటల్లో బీసీ జీ, ఓపీవీ జీరో మోతాదు, హెపటైటిస్ బి- వేయాలన్నారు. 6 వారాలకు ఓపీవీ-1, పెంటావాలెంట్-1, రోటా-1, ఎఫ్ఐపీవీ-1, పీసీవీ-1 టీకాలు వేయాలని సూచించారు. అప్పుడే శిశు మరణాలు తగ్గుతాయన్నారు. ఎంఈఓలు రాజేంద్ర ప్రసాద్, గిరిజ, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

మా భూమిని ఇతరులకు పట్టా చేసి ఇచ్చారు

పెనుమూరు (కార్వేటినగరం) : 'మా అనుభవంలో ఉన్న పట్టా భూమిని ఇతరుల పేరుతో పట్టా చేసి ఇచ్చారని కలవగుంట రెవెన్యూ కె.పి వడ్డిగుడిసెలు గ్రామానికి చెందిన టి.చిన్నబ్బ కుమారుడు టి.జయచంద్ర వాపోయారు. ఆయన సోమవారం తహసీల్దారు సుభద్రకు ఫిర్యాదు చేశారు. తనకు 2002లో అప్పటి ప్రభుత్వం కలవగుంట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 876/3, 876/4, 1280/15లో సుమారు ఒక ఎకరా 50 సెంట్ల భూమికి పట్టా ఇచ్చిందన్నారు. అప్పటి నుంచి తాము పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు. ఆ భూమిని పెద్దరాజుపల్లెకు చెందిన ఎ.నాగరత్నం మందిడి భార్య కాంచన పేరుపై మండల రెవెన్యూ అధికారులు పట్టా చేసి ఇచ్చారని వాపోయారు. ఆ పట్టాను రద్దు చేసి తమకు పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని కోరారు. లేకుంటే జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు.

ప్రజల నాయకుడు వైఎస్సార్

- మహానేత జీవితం అందరికీ మార్గదర్శకం
- నేనెప్పుడూ ప్రజల పక్షమే
- పార్టీ శ్రేణులు అధైర్యపడాల్సిన అవసరం లేదు
- అండగా ఉంటాం
- మాజీమంత్రి ఆర్‌కే రోజా

నగరి : మహానేత వైఎస్సార్ పేదలకు సేవ చేయడానికే పుట్టిన వారికి సేవ చేసే భాగంలోనే ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి అని మాజీమంత్రి ఆర్కే రోజా అన్నారు. సోమవారం మహానేత 75వ జయంతిని పురస్కరించుకుని స్థానిక బస్టాండు ప్రాంగణంలోని వైఎస్సార్ విగ్రహానికి, ఓంశక్తి ఆలయం సమీపంలో ఉన్న మహానేత విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. ఏరియా ఆస్పత్రిలో ప్రతి వార్డులోని పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నేత వైఎస్సార్ అన్నారు. 108, ఆరోగ్యశ్రీ అంటూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వైఎస్సార్ భౌతికంగా దూరమై 14 ఏళ్లు దాటినా ప్రజల మనసుల్లో చిరంజీవిగా ఉన్నారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం అన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవం తెచ్చి రైతుకు ఊపిరి పోసిన నాయకుడు వైఎస్సార్ అన్నారు. మళ్లీ రాజన్న పాలన కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పోరాడాలన్నారు.

నేనెప్పుడూ ప్రజాపక్షమే..

గెలిచినా.. ఓడినా.. అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తానెప్పుడూ ప్రజాపక్షమే అని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు తానెప్పుడూ ముందుంటానన్నారు. పార్టీ శ్రేణులు అధైర్య పడాల్సిన అవసరం లేదని తానెప్పుడూ అండగా ఉంటానన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు అండగా నిలబడి పార్టీ పటిష్టతకు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, జెడ్పీటీసీ సభ్యుడు గాంధీ, ఎంపీపీ భార్గవి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు బీఆర్వీ అయ్యప్పన్, వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దామరపాకంలో..

మండలంలోని దామరపాకం గ్రామంలో పార్టీ నాయకుడు గణపతి శెట్టి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సచివాలయ ప్రాంగణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలదండలు వేసి, కేక్ కట్‌చేసి నివాళులర్పించారు.

నింద్రలో..

నింద్ర: దివంగనేత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు సోమవారం మండలంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. కొప్పేడులో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. కర్పరవేడు, ఇరుగువాయి, నింద్ర జగనన్న కాలనీలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, ఎంపీటీసీ సభ్యులు విజేష్, కోఆప్షన్ సభ్యులు అనిల్, సర్పంచ్ బాబురెడ్డి, పార్టీ నాయకులు వేణురాజు, మేరి, మునికృష్ణారెడ్డి, శివలింగా ఆచారి, సునీల్, చెంచమ్మ, దామోదరం, చార్లి, సుబ్రమణ్యంయాదవ్, మహేష్, రామచంద్రారెడ్డి, లక్ష్మిపతి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



నగరిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి ఆర్కేరోజా

చిరస్మరణీయుడు వైఎస్సార్

పుత్తూరు: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో గూడుకట్టుకున్న చిరస్మరణీయుడని వైఎస్సార్‌సీపీ నేత వై.కుమారస్వామిరెడ్డి అన్నారు. మహానేత వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి చూపిన బాటలోనే పయనించి సంక్షేమ పాలన అందించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, నాయకులు శ్రీనివాసులురెడ్డి, మాహీన్, ప్రసాద్, మనోహర్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, మునిరత్నం, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుత్తూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న కుమారస్వామి రెడ్డి

విజయపురంలో..

విజయపురం : వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను విజయపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలదండలు వేసి పూజలు చేసి నివాళులర్పించారు. వైఎస్సార్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు అందిస్తున్న మాజీ మంత్రి ఆర్కేరోజా



దామరపాకం గ్రామంలో నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



నింద్రలో..

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

వెదురుకుప్పం: అధికార పార్టీ నాయకుల దాడులకు నాయకులు, కార్యకర్తలు భయపడొద్దని, అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం తెలిపారు. ఆయన సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో వెదురుకుప్పంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా నాయకులు, కార్యకర్తలు కలిసి పోరాటం చేద్దామన్నారు.

ఎంపీపీ నాగరాణి మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఆదుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకులు మునుపెన్నడూ లేని విధంగా అరాచకాలు సృష్టిస్తున్నారని, వాటిని ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సుకుమార్, నాయకులు షణ్ముగరెడ్డి, దేవరాజారెడ్డి, పరంధామరెడ్డి, వెంకటేశ్, పెద్దబ్బరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బట్టే సుబ్రమణ్యం

సంతలో వ్యాపారులకు ఏర్పాట్లు

కార్వేటినగరం : వారపు సంతలో వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు పంచాయతీ ఈవో పీఎస్ మణి తెలిపారు. ఆయన సోమవారం వారపు సంతలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వారపు సంత నుంచి పంచాయతీకి అధిక ఆదాయం వస్తోందన్నారు. ఈ క్రమంలో వ్యాపారులకు తగిన వసతులు కల్పించడం తమ లక్ష్యమన్నారు. అదే విధంగా సంతగేటులో మందుబాబులు ఆగడాలను అరికట్టేందుకు, పశువుల బెడదను అరికట్టేందుకు ప్రత్యేక చొరవ తీసుకుని గేటు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.



వారపు సంత ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఈవోపీఎస్ మణి

శేష వాహనంపై పరాశరేశ్వరస్వామి

నారాయణవనం: టీటీడీ అనుబంధ చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి శేషవాహనాన్ని ఉత్సవర్లు అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యపూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. పరివార దేవతలకు నిత్య కైంకర్యాలను పూర్తి చేసి నైవేద్య సమర్పణ చేశారు. చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించి దూప, దీప నైవేద్యాలను సమర్పించారు.

లోకనాథరెడ్డి కుటుంబానికి పరామర్శ

వెదురుకుప్పం: మండలంలోని ఆళ్లమడుగు గ్రామానికి చెందిన సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి కుటుంబాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి పరామర్శించారు. లోకనాథరెడ్డి తండ్రి అప్పిరెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న నారాయణస్వామి సోమవారం గ్రామానికి చేరుకుని అప్పిరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బొమ్మయ్యపల్లె ఎంపీటీసీ భాస్కర్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి ఉన్నారు.



లోకనాథరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

చేతివృత్తులతో మహిళల ఆర్థికాభివృద్ధి

పాలసముద్రం : మహిళలు చేతివృత్తులు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రూరల్ యాక్షన్ సంస్థ ప్రతినిధి చిట్టిబాబు తెలిపారు. వీర్లగుడి దళితవాడలో సోమవారం కాయర్ బోర్డు ఆధ్వర్యంలో మహిళలకు స్పిన్నింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. రూరల్ యాక్షన్ సంస్థ ప్రతినిధి చిట్టిబాబు మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్‌లో బ్యాంకు లింకేజ్ కూడా ఉంటుంది. ప్రోగ్రామ్ 2 నెలలు ఉంటుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే చేతివృత్తుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిండుర్ సంస్థ రవి, క్రాస్ సంస్థ భూపతి, రిటైర్డ్ టీచర్ ఆర్ముగం, ట్రైనర్లు లిల్లీ, రేఖ, గ్రామస్తులు బాబు పాల్గొన్నారు.



మహిళలకు చేతివృత్తులపై అవగాహన కల్పిస్తున్న చిట్టిబాబు

పేదవాడి గుండె చప్పుడు వైఎస్సార్

– వైఎస్సార్‌కు ఘన నివాళి

కార్వేటినగరం : పేదల గుండె చప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. ఎంపీపీ లత ఆధ్వర్యంలో సోమవారం ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేదలకు ఉన్నత చదువులు అందించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. ఉచిత విద్యుత్ పథకంపై తొలి సంతకం చేసి రైతును ఆదుకున్నారని వివరించారు. రుణమాఫీ చేసి రైంతు బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. ఆరోగ్యశ్రీతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, వైస్ ఎంపీపీలు కార్తీక్‌రెడ్డి, మణెమ్మ, కోఆప్షన్ సభ్యుడు పట్నం ప్రభాకర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ పురంధర్, సర్పంచ్ ధనుంజయవర్మ, పెరియస్వామిరెడ్డి, లోకనాథనాయుడు, ఎంపీటీసీ మురగయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకటరత్నం, పురుషోత్తంరాజు, శివప్రకాష్ మొదలి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరులో...

గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరులో వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హరిబాబు, నేతలు ముని రాజారెడ్డి, వెంకట్ రెడ్డి, చిన్నమరెడ్డి, ఎంపీటీసీలు గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, గంగాధర్ నెల్లూరు సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్, బలరాం రెడ్డి, రామచంద్రారెడ్డి, నాయనిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాలగంగానపల్లి పంచాయతీలో ఉపేంద్ర, అలీషేర్‌ఖాన్, జ్ఞానేంద్ర రెడ్డి, నాయకులు విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్నులు అందజేశారు.

పెనుమూరులో..

పెనుమూరు (కార్వేటినగరం) : దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పెనుమూరులో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామసాని విజయకుమార్‌రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మహాసముద్రం సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దరాజుపల్లె, తోకలచేను, పెనుమూరు, చిప్పారపల్లె, గుంటిపల్లె రోడ్డు, గొడుగుమానుపల్లె గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌లు కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొరస్వామి, వైస్ ఎంపీపీ కోదండన్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కారేటి గోవిందరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తినాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బండి కమలాకర రెడ్డి, మండల యువత అధ్యక్షుడు కామసాని లోకేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, రామకృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేశులు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ జమున, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం : పేద ప్రజల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వైఎస్సార్ జయంతిని వెదురుకుప్పం, పచ్చికాపల్లం, దేవళంపేట, మిట్టూరులో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, యువత అధ్యక్షుడు గణపతిరెడ్డి, ఎంపీటీసీ గుణశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, ఏఎంసీ చైర్మన్ మునస్వామి, డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, గోవిందరెడ్డి, గఫూర్, సర్పంచ్ గోవిందయ్య, మాజీ మండల యువజన విభాగం అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, సాంస్కృతికి విభాగం అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, గోవిందన్, ఈశ్వరరెడ్డి, హేమశేఖర్ రెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శ్రీరంగరాజపురంతో పాటు 49 కొత్తపల్లిమిట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. పేదల కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలు అమలుచేసి వారి గుండెల్లో దేవుడిలా నిలిచిపోయారని తెలిపారు. మాజీ జెడ్పీటీసీ గురవారెడ్డి, కుప్పయ్య, జనార్ధన్, శ్యామ్, సుధ, దొరస్వామి, బాబు, చంద్రశేఖర్, మణి, ముత్యాలు, యుగంధర్, గోవిందరెడ్డి, హరిరెడ్డి, శీనయ్య, హరిప్రసాద్‌రెడ్డి, కాలప్ప, మహేష్, అమృతరాజ్, వరదయ్య, గోవిందయ్య, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలంలోని రాచపాల్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, పుష్ప, మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ అన్బలగన్, సర్పంచ్ అయ్యప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బిషెట్లు పంపిణీ చేశారు. 500 మందికి అన్నదానం చేశారు. సర్పంచ్ గాలి మహేష్ బాబు, భాస్కర్‌రెడ్డి, అనురేఖ, ఎంపీటీసీ గోవిందరాజు, సుందరరాజు, అరుల్, తిరుమళ, పోలయ్య, నరసింహనాయుడు, పద్మనాధనాయుడు, క్రిష్ణయ్య, ప్రకాష్, పయణి తదితరులు పాల్గొన్నారు.



కార్వేటినగరంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



జీడీ నెల్లూరులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పెనుమూరు: పెద్దరాజుపల్లె వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకుల నివాళి



వెదురుకుప్పం: వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు



పాలసముద్రం : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు